# టెక్సాస్‌లో సంగీత విభావరి



డల్లాస్ : ఆస్టిన్‌లోని టెక్సాస్ విశ్వవిద్యాలయంలో తెలుగువిద్యార్థులకు చేయూతనిచ్చేం దుకు సెంటెనియల్ ఉన్నత పాఠశాలలో 'తానా' 'టాంటెక్స్' సంయుక్త నిర్వహణలో సంగీత విభావరి కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రముఖ సంగీత దర్శకులు ఆనంద్ నేతృత్వంలో సాగిన ఈ విభావరిలో సౌజన్య. అనితా కృష్ణ, విశ్వాన్, అభినవ ఘంటశాల చంద్రతేజలు 'గుర్తుకొస్తున్నాయి' పేరుతో జరిగిన సంగీత కార్యక్రమం వీక్షకులను విశేషంగా ఆకర్షించింది. టాంటెక్స్ అధ్యక్షుడు శ్యామల రుమల్ల అతిథులకు స్వాగతం పలకగా 'తానా' కార్యదర్శి ప్రసాద్ తోటకూర ఆనంద్‌ను సభకు పరిచయం చేశారు. ఈ విభావరికి జీఅండ్‌జీ గ్లోబల్ కన్సార్టియం, గ్యాలవ్ టెక్నాలజీస్, ఏఐటీసీ యూఎస్‌ఏ, రేడియో సలాం నమస్తే, ప్రైమస్, ప్రీమియర్ ఐటీ సొల్యూషన్స్, డా. సుబ్రమణ్యం, సుభాషిణిరెడ్డి బోయ, రవికుమార్, అనురాధా వేమూరు... తదితరులు చేయూతనందించారు.



ఆస్టిన్‌లోని టెక్సాస్ విశ్వవిద్యాలయంలోని తెలుగు బోధనా విభాగానికి లక్ష డాలర్ల సాయం చేస్తున్నట్టు ప్రసాద్ తోటకూర ప్రసంగించారు. ఇతర భాషల విద్యార్థులు కూడా తెలుగును అధ్యయనం చేసేందుకు ఉత్సాహం చూపించడంపై ఆయన హర్షం వ్యక్తం చేశారు. గ్యాలవ్ టెక్నాలజీ సంస్థ సీఈవో మనోహర్‌రెడ్డి మాట్లాడుతూ విశ్వవిద్యాలయం

లో తెలుగు నేర్చుకునే విద్యార్థులకు 500 డాలర్ల ఉపకారవేతనాన్ని ఇవ్వనున్నట్టు తెలిపారు. టాంటెక్స్ కార్యదర్శి ఎన్.ఎం.ఎస్.రెడ్డి వందనసమర్పణతో కార్యక్రమం ముగిసింది. ఈ కార్యక్రమంలో డా. యోగిచిమట, డా. రాజనరేందర్ రెడ్డి, డా. రమణ జువ్వాది, రావు కలవల, మురళి వెన్నం, అజయ్ రెడ్డి, డా. తారారెడ్డి డా. రమణారెడ్డి, సంజయ్ ఆనంద్, డా. బంగారురాజు, డా. గిరిధర్ ముండ్లూరు, డా. కృష్ణబాబు చందూరు. డా. విష్ణు కలిదిండి, వెంకట్ రెడ్డి, సత్యనారాయణరెడ్డి, రామారావు ముళ్లపూడి, యోగానందరెడ్డి, రామ్ యలమంచలి, స్వరూప తోటకూర, చంద్ర కన్నెగంటి, ఉమా యలమంచలి, సతీష్ మండువ, మూర్తి ములుకుట్ల, శ్రీధర్ కొర్సపాటి ( టాంటెక్స్ ప్రెసిడెంట్ ఎలక్ట్), ... తదితరులు పాల్గొన్నారు.



ప్రసాద్ తోటకూర ధన్యవాదాలు తెలిపారు.

యుటి ఆస్టిన్ వద్ద తెలుగు నేర్చుకోవటంలో అత్యున్నత ప్రతిభ కనపర్చిన విద్యార్థులకు ప్రతి ఏటా 500 డాలర్లు ఉపకారవేతనంగా ఇస్తామని గల్లోప్ టెక్నాలజీస్ పిఇఒ మనోహర్ రెడ్డి ప్రకటించారు.

ఐదేళ్ల కాలానికి తెలుగును బోధించేందుకు గాను యుటి ఆస్టిన్‌కు 100,000 డాలర్లు

చెల్లించేందుకు తానా అంగీకరించిందని ప్రసాద్ తెలిపారు. యుటి ఆస్టిన్ వద్ద తెలుగే తరులు, అమెరికా విద్యార్థులతో కలుపుకుని 20 మందికి పైగా విద్యార్థులు తెలుగు నే ర్చుకోవటం సంతోషంగా ఉందని ఆయన అన్నారు.

కార్యక్రమంలో టాన్‌టెక్స్ అధ్యక్షురాలు శ్యామల రుమాళ్ల, శ్రీధర్ కొర్రపాటి, తానా సంయుక్త కార్యదర్శి రామ్ యలమంచిలి, తానా సభ్యత్వ సేవలు ఛైర్మన్ మురళీ వెన్నం తదితరులు జి.ఆనంద్‌ను సత్కరించారు.